నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
జగిత్యాల
గురువారం 20 జూలై 2023
THURSDAY, JULY 20, 2023
JAGTIAL
పేజీలు : 12
PAGES

కేసీఆర్ సారు ఉయ్యాలో..
కరెంటు తెచ్చే ఉయ్యాలో..
రైతు బంధు ఇచ్చె ఉయ్యాలో..
కేసీఆర్‌కాదా ఉయ్యాలో..
రొండువేల పింఛినిచ్చే ఉయ్యాలో..
పింఛినిచ్చినాడు ఉయ్యాలో..
కేసీఆర్ మా అన్న ఉయ్యాలో..
సాయం జేత్త ఉంటడు ఉయ్యాలో ..
లచ్చరూపాలైతే ఉయ్యాలో..
కల్యాణ లచ్చిమి ఉయ్యాలో..
కల్యాణలచ్చిమి ఉయ్యాలో..
లచ్చిమిచ్చినాడు ఉయ్యాలో..
కేసీఆరునైనా ఉయ్యాలో..
ఎప్పటికీ మరువం ఉయ్యాలో..
కాంగ్రెస్‌నైతే ఉయ్యాలో..
తరిమి కొడుతం ఉయ్యాలో..

## కాంగ్రెస్‌నైతే ఉయ్యాలో.. తరిమి కొడుతం ఉయ్యాలో..



లింగంపల్లిలో మహిళలతో కలిసి నాట్లు వేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

.. అంటూ గంగాధర మండలం లింగంపల్లిలోని మహిళా కూలీలు పాడిన పాట అలరిస్తున్నది. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బుధవారం గ్రామానికి రాగా, ఆ కూలీలు ఇలా ప్రభుత్వ పథకాలను బతుకమ్మ పాట రూపంలో పాడి సీఎం కేసీఆర్‌పై అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో కలిసి పొలంలో నాట్లు వేశారు.

- గంగాధర, జూలై 19



పెగడపల్లి: నందగిరి రైతు వేదిక ఎదుట రైతులతో కలిసి సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న మంత్రి ఈశ్వర్

- ఆ పార్టీ అంటేనే కోతలు.. కష్టాలు
- ఎంతో మంది ఉసురు తీసింది
- చీకటి పాలనను ఎట్ల మరిచిపోతం?
- మూడు గంటల కరెంట్ ఏం సాల్తది?
- అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ క్షమాపణ చెప్పాలిందే
- మేం సంతోషంగా ఉంటే ఇన్ని కుట్రలా?
- కాంగ్రెసోళ్ల మాటలు నమ్మేది లేదు
- పల్లెలకు వస్తే తరిమికొడుతం
- మండిపడుతున్న కర్షకలోకం
- మూడో రోజూ నిరసనగళం
- రైతు వేదికల సాక్షిగా తీర్మానాలు
- సీఎం కేసీఆర్ వెంటే నడుస్తామని స్పష్టం

# కాంగ్రెస్.. రైతులపాలిట శని

కాంగ్రెస్ కుట్రలపై కర్షకలోకం కన్నెర్ర జేస్తున్నది. 24గంటల ఉచిత విద్యుత్‌పై రేవంత్ చేసిన వ్యాఖ్యలపై భగ్గుమంటున్నది. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మూడో రోజూ రైతు వేదికల సాక్షిగా రైతులు ఆగ్రహించారు. 'కాంగ్రెస్ రైతుల పాలిట శనిలా దాపురించింది. నాడు అరిగోస పెట్టింది. ఇప్పుడు మళ్లీ అట్లనే చేయాలని చూస్తున్నది. ఎవుసానికి మూడు గంటలు ఎట్ల సాల్తది? మేం సంతోషంగా ఉంటే ఇన్ని కుట్రలా? ఈ కాంగ్రెసోళ్ల మాయమాటలు ఇంక నమ్మేది లేదు. ఊళ్లకు రానిచ్చేది లేదు' అంటూ మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి భేషరతుగా తమకు క్షమాపణ చెప్పాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. 'మూడు గంటల కరెంట్ చాలు అన్న కాంగ్రెస్ మాకు వద్దు.. మూడు పంటలకు కరెంట్ ఇస్తున్న సీఎం కేసీఆర్ కావాలి' అంటూ తీర్మానాలు చేశారు. కాగా.. పెగడపల్లి మండలం నందగిరిలో మంత్రి కొప్పుల ఈశ్వర్, వీణవంక మండలం చల్లూర్‌లో మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి, పొలాస, కోనాపూర్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఇబ్రహీంపట్నం మండలం గోదూర్‌లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని, కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టారు.

- మెట్‌పల్లి/ జగిత్యాల రూరల్ / పెగడపల్లి/ సారంగాపూర్, జూలై 19

..మధ్యపేజీలో

## రేవంత్.. నీకు బడితె పూజ తప్పది



కరెంట్ గురించి రేవంత్ మాట్లాడిన మాటలు నాకు చాన బాధనిపించినయ్. అతనికి కరెంట్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నడు. మళ్లోసారి ఇట్లనే మాట్లాడితే మా చేతిల బడిత పూజ తప్పది. తెలంగాణ రాక ముందు కరెంట్ పరిస్థితి ఎట్లుండె. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు మూడు గంటలు సుతం ఇయ్యలె. రాత్రి కరెంట్ ఇస్తే రైతులువడ్డ గోస ఎట్లుండె. పాములు కరిసి, తేళ్లు కుట్టి, కరెంట్ షాకులు కొట్టి చనిపోయిన సందర్భాలు రేవంత్ నీకు తెల్వదా..? పొద్దంతా ఇచ్చిన కరెంట్ ఎట్లుంటే కాలువ సాగక ముందే ట్రిప్పయ్యేది. పంటలు ఎండి పోయి రైతులు అరిగోసవడ్డరు. ఇవన్నీ రేవంత్ రెడ్డికి తెల్వదా? తెలంగాణ వచ్చినంక 24గంటల కరెంట్ ఇస్తున్నరు. రైతులు ఇయాళ ఇంత గొప్పగా పంటలు పండిస్తున్నరు. రైతును రాజును చేయాలనే ఆలోచనతో కేసీఆర్ ఉన్నరు. రైతులు సల్లగుంటే రేవంత్ రెడ్డి కండ్లు మండిచ్చుకుంటున్నడు. ఆయనకు గుణపాఠం తప్పదు. కాంగ్రెస్ నాయకుల్లారా.. ఖబడ్దార్ మా రైతుల జోలికిరాకున్రి.

- జేరిపోతుల సుదర్శన్ , రాయికల్ (సైదాపూర్)







పెగడపల్లి: నందగిరిలో సమావేశానికి హాజరైన రైతులు



## అంజన్న క్షేత్రానికి మంచినీటి వసతి

- సంతలోని లొద్దికి వరదకాలువ నుంచి నీటి పంపింగ్
- ₹13.43 కోట్లతో ఎత్తిపోతల పథకం మంజూరు
- నేడు మంత్రి ఈశ్వర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ శంకుస్థాపన

.. IVలో

## 'వర్షా'తిరేకం

- ఉమ్మడి జిల్లాలో విస్తారంగా వానలు
- ఆనందంలో రైతులు

2లో..



కరీంనగర్ : వర్షంలో తడుస్తూ వెళ్తున్న వాహనదారుడు


